www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 05 | జూన్ | 2025
పేజీలు 7

## ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌పై చర్యలేవీ..?




-బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోరా...?
-ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా అధికారులకు మమకారమేంటో..?

సెంటర్ స్ప్రెడ్

## కోట్లకు పడగలెత్తిన మట్టి మా(హా)రాజులు..!



- కోట్లలో మట్టి వ్యాపారం
- కనుమరుగవుతున్న మట్టి గుట్టలు
- నిబంధనలు బేఖాతర్..
- అనుమతులు అడిగేదే లేదు

**మట్టి బంగారం అవుతుంది అంటే ఎలా సాధ్యం అనుకోవద్దు. ఇప్పుడు అతిపెద్ద లాభసాటి వ్యాపారంగా మారింది మట్టి తరలింపు.** అక్రమ మట్టి తోలకాలతో అక్రమార్కులు కోట్లు పోగేసుకుంటున్నారు. పట్టణాలు, పల్లెలు, ఏజెన్సీ ప్రాంతాలు అనే తేడా లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నాయి. ఒకప్పుడు ప్రకృతి రమణీయతకు పేరుగాంచిన గుట్టలు ఇప్పుడు కనుమరుగయ్యాయి. నిబంధనలు, అనుమతులు మనం చెప్పుకోవటానికి తప్ప అక్రమార్కులకు ఇవేవి పట్టవు. గుట్ట మాదే, మట్టి మాదే అంటున్న అధికారులు ఆవైపు కన్నెత్తి చూడటం లేదు. మాముళ్ల మత్తులో జోగుతున్న అధికార యంత్రాంగానికి తరలిపోతన్న మట్టి, కనుమరుగవుతున్న మట్టి గుట్టలు కనిపించటం లేదు. కొందరు ప్రజాప్రతినిధుల ఊతం, మరికొందరి వాటాలు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. ఈ అక్రమానికి తెరపడేవిధంగా చర్యలు తీసుకోకపోతే అక్రమార్కులు మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో



### అర్హులందరికీ దశల వారీగా
# ఇందిరమ్మ ఇండ్లు



- ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నాం
- ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొన సాగుతుందని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార , పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం టి.సి.వి రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం 530 మంది లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు...ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖా లలో ఆనందం చూస్తుంటే తాను

మిగతా 2లో..

# రేపటి నుంచి బడిబాట




-విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యం
-ఈనెల 6 నుంచి 19 వరకు నిర్వహణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా రేపటి నుంచి జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈనెల ఆరు నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 1214 పాఠశాలల్లో 69వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. అంతకు ముందు సంవ త్సరం కంటే గతేడాది ఆరువేల మంది విద్యార్థులు తగ్గి నట్లు సమాచారం. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య తగ్గ కుండా పెరిగేలా అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ విద్యార్థు లను చేర్పించాలని ప్రచారం చేపట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు,

మిగతా 2లో..

# కోట్లకు పడగలెత్తిన మట్టి మా(హా)రాజులు..!



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఉత్తగా పారబోసే దినుస్సు ఇసుక పిరమైందన్నట్లు ఇప్పుడు మట్టికి ఎనలేని డిమాండ్ ఏర్పడింది. అభివృద్ధితో ప్రకృతి వినాశనం అవుతుంది అన్నట్లుగానే రియల్ వెంచర్లు, రోడ్ల నిర్మాణం ఇతరత్రా అభివృద్ధి పనులకు మట్టిని ఉపయోగిస్తున్నారు. పట్టా భూమిలో మట్టిని తరలించాలన్న ప్రభుత్వ అనుమతి తప్పనిసరి, ఇది సామాన్యుడికే అక్రమార్కులు మట్టిని ప్రభుత్వ భూముల నుంచి, రిజర్వు ఫారెస్ట్ నుంచి, కొండలు, గుట్టల నుంచి తరలించినా పట్టించుకునే నాధుడే లేడు. హైవేల నిర్మాణం కోసం మట్టి తరలింపుకు అధికార యంత్రాంగం అనుమతులు ఇచ్చినా ఆ మాటున ప్రైవేటు వ్యక్తులు మట్టిని తరలించుకుపోతున్నారు. మట్టి వ్యాపారం కాసులు కురిపిస్తుంది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మట్టి దందా యధేచ్ఛగా కొనసాగుతుంది. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా మట్టి అవసరమైన వారు వీరిని సంప్రదిస్తే చాలు మీకు అవసరం ఉన్న చోటుకు మట్టి తరలి వస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గుట్ట ఇప్పుడు తరలి పోతుంది, (కరిగిపోతుంది)భద్రాచలం వెళ్తుంటే ఎత్తుగా ప్రకృతి రమణీయత ఉట్టిపడేలా ఉన్న ఈ గుట్టపై మట్టి మాఫియా కన్నుపడింది. పట్టపగలే యంత్రాలతో పెకిలించి మట్టిని తరలించుకుపోతున్నారు. యంత్రాల చప్పుళ్లు వినపడని అధికారులకు ట్రాక్టర్లలో తరలిపోతున్న మట్టి కనిపించటం లేదు. 1/70 చట్టం పరిధిలో ఉన్న ఈ ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. కనీసం గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే తరలించుకుపోతున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఏజెన్సీ పరిధిలోని ఆళ్లపల్లి, గుండాల మొదలు అన్ని ఏజెన్సీ మండలాల్లోనూ మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా జరుగుతుంది. ఏన్కూరు మండలంలో మాయమవుతున్న గుట్టలపై ఆందోళనలు నిర్వహించినా మట్టి తరలింపు ఆపలేకపోయారు. ఇక పట్టణ సమీప ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణం. ప్రైవేటు తరలింపు సంగతి ఇలా ఉంటే ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి మట్టి కేటాయింపులు అధికారికంగా జరుగుతాయి. కానీ ఎక్కడ అనుమతి తీసుకున్నారో అక్కడి నుంచి కాకుండా సమీప ప్రాంతాల నుంచి మట్టిని తరలిస్తూ గుత్తేదారులు తమ పని పూర్తి చేసుకుంటున్నారు. ఖమ్మం రూరల్ మండలంలో ఒక రోడ్డు నిర్మాణానికి అనుమతులు లేకుండానే చెరువు మట్టి వినియోగించాడని ఆరోపణలు వినవస్తున్నాయి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. చాలా మంది గుత్తేదారులు ఇదే పని చేస్తున్నారు. అక్రమంగా మట్టి తోలకాలు, తరిగిపోతున్న గుట్టలకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మత్తులో మైనింగ్ శాఖ ...**

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మైనింగ్ శాఖ మత్తులో జోగుతుంది. అక్రమ మట్టి తోలకాల గురించి మైనింగ్ శాఖకు పట్టింపు లేదు. ఏది ఎటు తరలిపోయినా వారు పట్టించుకునే స్థితిలో లేరు. వారికి ముట్టాల్సింది ముడితే చాలునన్న భావనలో ఉన్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఏదో మత్తులో లేకపోతే కండ్ల ముందే గుట్టలు కనిపించకుండా పోతుంటే ఎందుకు స్పందించారన్న ప్రశ్న వినిపిస్తుంది. ఉన్నతాధికారులు, చట్ట సభల సభ్యులు అమాత్యులు అక్రమ మట్టి తోలకాలను నిరోధించకపోతే ఒకప్పటి కథగా గుట్టలు ఉండేవి, మట్టి దిబ్బలు ఉండేవి అని చెప్పుకోవాల్సి వస్తుంది.

# రేపటి నుంచి బడిబాట

**(మొదటిపేజీ తరువాయి)**

యూనిఫాం పంపిణీ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వసతుల కల్పనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేసుకుంటూ ఈ ఏడాది బడిబాటను పకడ్బందీగా నిర్వహించేలా జిల్లా విద్యాశాఖాధికారులు దృష్టి సారించారు. ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో ఉన్న వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ బోధన, ఇంగ్లీష్ బోధన ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. ఈ ఏడాది బడిబాట కార్యక్రమాన్ని ముందుగానే నిర్వహిస్తుండడంతో మంచి ఫలితాలు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరున గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఏడున ఇంటింటికి వెళ్లి బడిఈడు పిల్లలను గుర్తించనున్నారు. ఈ నెల ఎనిమిది నుంచి 10 వరకు కరపత్రాలతో ప్రచారం నిర్వహించనున్నారు. డ్రాపౌట్ పిల్లలను బడిలో చేర్పించడం, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించేలా చర్యలు చేపట్టనున్నారు. 11న ఆయా కార్యక్రమాలపై సమీక్షించనున్నారు. ఈనెల 12న అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలను ప్రారంభించనున్నారు. తొలి రోజు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం ను అందించేలా కార్యాచరణ చేపట్టారు. ఈనెల 13న సామూహిక అక్షరాభ్యాసం బాలల సభ నిర్వహించనున్నారు. ఈనెల 16న ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), లెర్నింగ్ ఇంప్రూమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 17న విలీన విద్య, బాలికల విద్యా దినోత్సవాన్ని జరపనున్నారు. 18న తరగతి పాఠశాలల్లో డిజిటలీకరణ పై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించనున్నారు. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నారు.

## వెదురు బొంగులు, ఇనుప తుక్కు వేలం

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ పరిధిలోని గరిమెళ్లపాడు నర్సరీ, చుంచుపల్లి మండలం ప్రశాంత్‌నగర్ గ్రామపంచాయితీలో సుమారు 98 పొదల వెదురు బొంగులు, ఇనుప తుక్కు సుమారు 500 కేజీలు వేలయం వేయనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తెలిపారు. ఉత్సాహవంతులైన వారు ధారావత్తు సొమ్ము రూ.3000 చెల్లించి ఈనెల 10 ఉ.10.30 గం.లకు గరిమెళ్లపాడు నర్సరీలో జరిగే వేలం పాటలో పాల్గొనవచ్చని, వేలం రద్దు చేయడానికి, తిరిగి నిర్వహించడానికి పూర్తి అధికారం ఐటిడిఏ పిఓకు అందని తెలిపారు.

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు

**(మొదటిపేజీ తరువాయి)**



భావోద్వేగానికి లోనయ్యానన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందన్నారు గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందన్నారు. మొదట విడతగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.22వేల500కోట్ల రూపాయాలతో 4లక్షల50వేల ఇండ్ల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందన్నారు. ఎన్ని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఆయన ఆదేశాలతో పాలన కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3వేల500ఇండ్లు, చెంచులకు కూడా పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింక్ చొక్క వేసుకున్న వారికి మాత్రమే పథకాలు ఇచ్చారని, తమ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేదకు ఇళ్లు నిర్మాణాలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలనే 20లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత పాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమాలు ఇస్తున్నామన్నారు. అలాగే రైతులకు దాదాపు రూ.21వేల కొట్ల రూపాయలు ఖర్చు చేసి 2లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.12వేలకు పెంచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఆరంభం మాత్రమేనని, అంతం లేకుండా నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం రామన్నపేట, దారేడు, పోలిశెట్టిగూడెం, తీర్థాలలో సీసీ, బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్‌కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, ఆర్డీఓ నరసింహారావు, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏడిఏ సరిత, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావత్ రామ్మూర్తినాయక్, అజ్మీరా అశోక్‌నాయక్, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, భూక్య సురేష్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, మారెమ్మగుడి డైరెక్టర్ బానోత్ భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు బోడ వెంకన్న, బానోత్ కిషోర్, కందుకూరి వెంకటనారాయణ, హరి, చింతమళ్ల రవికుమార్, నెల్లూరి వినోద్ పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి







**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చంద్రరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండలపరిధిలోని రంగాపురం గ్రామసభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ పంచాయితీలో పేరుకుపోయిన సమస్యలన్నింటిని గుర్తించి ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలన్నారు. ఇందుకోసం శాఖ సభ్యులంతా కలిసికట్టుగా నడుంబిగించాలన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, మాజీసర్పంచ్ మలోత్ హరి, బానోత్ హతీరామ్, మాలోత్ చంద్రు, గోపి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా మాలోత్ హరి, సహాయ కార్యదర్శిగా బానోత్ హతిరామ్‌తో పాటు మరో 9 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# చేపల వేట కోసం నల్ల చెరువులో సాగునీరు తొలగింపు

**-సాగుకు సన్నద్ధమవుతున్న సమయంలో నీరు విడుదలపై ఆగ్రహం**
**-ఐబి అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు**







**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సోమవరం గ్రామం సమీపంలోని నల్లచెరువు నీళ్లను ఎలాంటి అనుమతి లేకుండా చేపల వేట కోసం తొలగించారు. సుమారు 3.5 అడుగుల నీటిని అనాధికారికంగా తొలగించారు. నీళ్లు తొలగించడం ఏమిటని పలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపద్యంలో చెరువులో ఉన్న నీటిని తొలగించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి కోసం నీటిని తొలగించారు. ఎవరి అనుమతి తీసుకున్నారు. వ్యవసాయానికి నీరు ఎక్కడి నుంచి వస్తుంది. ఎందుకు ఉన్న నీటిని వృధా చేశారు. చేపల వేట కోసం వ్యవసాయ రంగానికి పనికొచ్చే సాగునీరుని వృధాగా బయటకు పంపిస్తారా, దీని వెనక ఎవరున్నారు, ఎవరెవరు ప్రమేయం ఉంది అనే దానిపై ఆగ్రహం వ్యక్తం అవుతుంది. నీటిపారుదలశాఖ అధికారులు నీటిని విడుదల చేయాలి. కాని అలాకాకుండా ప్రైవేటు వ్యక్తులు చెరువులోని నీటిని ఎలా విడుదల చేస్తారు. దీనిపై నీటిపారుదల శాఖ అధికారులకు రైతులు ఫిర్యాదు చేయనున్నారు. చెరువు నుంచి వృధాగా నీటిని తీయడం చేపల కాంట్రాక్టర్లు కోసమేనా నీటిని వదలడంలో డబ్బులు చేతులు మారాల్సిన అవసరం ఏముంది, ఎందుకు లక్ష రూపాయలు ఇవ్వవలసిన అవసరం వచ్చింది. అసలు చేపల వేట కోసం సాగునీటి నీటిని విడుదల చేయడం చట్టప్రకారం నేరం కాదా, సోమవారం నల్ల చెరువు నుంచి సాగునీటిని వృధాగా తూము ద్వారా తీసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క నీటిపారుదలశాఖ అధికారులు కూడా నీటిని విడుదలపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు పూర్తి నమ్మకం కల్పించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య విధాన పరిషత్ వైద్యశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలపై స్థానిక డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని, ప్రభుత్వం కోట్ల రూపాయలు పేద ప్రజల వైద్యానికి ఖర్చు చేస్తుందని ఆమె తెలిపారు. ఆసుపత్రిలో ఔషదాలు ఎప్పటికప్పుడు ఉండే విధంగా చూసుకోవాలని, అవసరమైతే ముందుగానే జిల్లా వైద్యశాల నుంచి మందులు దిగుమతి చేసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలతో పాటు వారికి సాధారణ కాన్పులు అయ్యే విధంగా వారిని ప్రోత్సహించాలని, డెలివరీ అయిన తల్లి పిల్లలను సురక్షితంగా సంరక్షించాలని తెలిపారు. తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందించే ఔషదాలు ఇప్పించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల పట్ల ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఇంటింటి వెళ్లి వారి వివరాలను స్థానిక ఆరోగ్య కేంద్రందో పొందుపర్చాలని, పురిటి నొప్పులు వచ్చే సమయానికి వారిని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించి సాధారణ కాన్పులు అయ్యే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పల్లె దవఖానాలో ఎఎన్ఎంలు, ,ఆశావర్కర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్యులు రోగుల పట్ల అత్యంత శ్రద్ధ వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో విధులకు హాజరుకాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సిలార్‌సాహెబ్, ఎంపిఓ సూర్యనారాయణ, స్థానిక డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిజెసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల(జిజెసి) 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 8న కళాశాల ఆవరణంలో నిర్వహించనున్న జిజెసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కోరారు. బుధవారం స్థానిక సితార హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1970లో మధిర జూనియర్ కళాశాల నిర్మాణం జరిగిందని, అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 20వేలకుపైగా విద్యార్థులు ఇంటర్మీడియేట్ విద్యను అభ్యసించినట్లు తెలిపారు. ఈ కళాశాలలో చదివిన చాలా మంది విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగారని, వారంతా డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా అనేక రంగాల్లో స్థిరపడి సేవలు అందిస్తున్నట్లు, వారు అందిస్తున్న సేవలు ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. అంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్న మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను మధిర చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలు ఐదు కమిటీల ఆర్గనైజింగ్‌లో ఆయా కమిటీల వారు బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల్లో హాజరయ్యే వారందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేడుకలకు కళాశాల పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు, మేధావులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, అద్దంకి విప్లవకుమార్, మల్లాది వాసు, మిరియాల రమణగుప్త, బెజవాడ రవిబాబు, బోయపాటి వెంకటేశ్వరరావు, ఎంఎ రహీం, మక్కెన నాగేశ్వరరావు, మువ్వా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దారా బాలరాజు సేవలు మరవలేనివి





**ప్రజాపక్షం/ మధిర :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు అకాల మృతి బాధాకరమని, పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. బుధవారం ఆత్కూరు గ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో ఆమె హాజరై బాలరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆమె మాట్లాడుతూ దారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడ్ని కోల్పోయామని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా మనిషిగా గుర్తింపు పొందిన బాలరాజు అకాల మృతి చెందటం బాధాకరమని అన్నారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో కృత్రిమ మేధస్సుపై అవగాహన సదస్సు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కృత్రిమ మేధ ప్రపంచ గతిని మార్చగలదని ఎన్ఐటి గోవా ప్రొ॥ ఎ. దామోదర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎస్‌బిఐటి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥ దామోదర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్‌నెట్ తర్వాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సరం సిఎస్‌ఈ (ఏఐఎంఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల తయారీలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో రెండు శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన ఎన్ఐటి గోవా ప్రొ॥ ఎడ్ల దామోదర్‌రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెల్‌లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన సూచనలు, సలహాలు అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని తెలిపారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో దామోదర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జే. రవీంద్రబాబు, ఎస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్, ఇంక్యూబేషన్ సెల్ ఇంచార్జి డా॥ స్ఫూర్తి, అశ్విని, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నివారణపై అవగాహన సదస్సును విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వాటి నివారణపై అవగాహన సదస్సు జూన్ 5న తిరుమలాయపాలెం రైతు వేదికలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఎస్కే. సిలార్‌సాహెబ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వాటి నుండి ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తులను పంటలను కాపాడటమే కాకుండా అధిక వర్షాలు కురిసినప్పుడు సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వైద్య అధికారులు ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామాల్లో తిరుగుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షతో పాటు పలు సూచనలు చేపట్టేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సదస్సుకు తప్పనిసరిగా మండల అధికారులంతా హాజరుకావాలని ఆయన తెలిపారు.

## తహశీల్దార్ లూథర్ విల్సన్‌ను కలిసిన చావా శివరామకృష్ణ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండల తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లూథర్ విల్సన్‌ను పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టాన్ని మండలంలో సమర్థవంతంగా అమలు చేయాలని, ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్, మండడి ఇజ్రాయిల్, వెన్నాం సుధాకర్ రెడ్డి, మిరియాల విక్రంరెడ్డి, పోలేపొంగు నరిసంహారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థినికి బంగారు పథకం

## - అందజేసిన గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు పంచాయతీపరిధిలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న షేక్ అయేషా బేగం బంగారు పథకాన్ని సాధించింది. 202024 విద్య సంవత్సరానికి గాను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యునివర్శిటి వారు 13వ వర్షికోత్సవంలో ప్రధానం చేశారు. దీనిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్ లోని యూనివర్శిటీలో విద్యార్థినికి అందజేశారు. ఎలక్ట్రికల్ విభాగంలో జెఎన్‌టీయూ స్థాయిలో 8.79 గ్రేడింగ్ పాయింట్లతో టాపర్‌గా నిలవడంతో లభించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌రావు, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, ఫ్యాకల్టీ విద్యార్థినిని అభినందించారు.

# నేడు విద్యుత్ సమస్యలపరిష్కారానికై సదస్సు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** మండలంలోని పల్లెగూడెం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికై నేడు సదస్సును నిర్వహిస్తున్నట్లు ఏడీఈ రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏదులాపురం, పల్లెగూడెం, ఆరెంపుల, తిరుమలాయపాలెం సెక్షన్ల వినియోగదారులు హాజరై సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1వరకు జరుగుతుందన్నారు. దీనికి సిజిఆర్‌ఎఫ్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, మెంబర్ టెక్నికల్ రమేష్, ఫైనాన్స్ చరణ్‌దాసు హాజరవుతున్నారన్నారు.

# నేరుగా విత్తే విధానంపై అవగాహన



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని గుదిమళ్ల, వెంకటగిరి రైతులకు నేరుగా విత్తే విధానంపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి పరిశోధన సంస్థ ద్వారా బుధవారం అవగాహన కల్పించారు. ఇలా చేయడం వలన కూలీల సమస్య అధిగమించడంతో పాటు నాటు వేసే పని ఉండదని, ఖర్చు తగ్గి నెలరోజుల్లోనే పంట చేతికి వస్తుందని వివరించారు. అలాగే ఈ విధానాన్ని ఎలా వ్యవహరించాలనే ఆంశాన్ని ప్రొజెక్టర్‌పై వేసి మరి చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుదిమళ్ల వాసికి డాక్టరేట్



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని గుదిమళ్లనివాసి చేకూరి సుధాకర్‌కు ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ లభించింది. 'నెట్వర్క్ లైఫ్‌టైం ఎన్హెన్స్ టెక్నిక్స్‌ఫర్‌వైర్‌లెస్ సెన్సార్‌నెట్వర్క్' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను జెఎన్‌టియూహెచ్ ఆధ్వర్యంలో అందుకున్నారు. దీనిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్‌లో జరిగిన యూనివర్శిటీ 135వ స్నాతకోత్సవంలో అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌కు కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## మేనేజర్ దుర్గాప్రసాద్‌కు సన్మానం



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ దుర్గా ప్రసాద్ రావు బదిలీపై క్వాలిటీ కొత్తగూడెం రీజియన్ ( కార్పొరేట్ ) ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యూ.సి ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఐ.ఎన్ టి.యూ.సి నాయకులు మాట్లాడుతూ మేనేజర్ దుర్గాప్రసాద రావు సుమారు ఎనిమిది సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇన్చార్జిగా, సేఫ్టీ ఆఫీసర్ గా ఆపరేషన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి, ఉత్పత్తి సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. భవిష్యత్ లో మరిన్ని మంచి పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐ వి రెడ్డి, సురేష్, కమిటీ నాయకులు రఫీ, కిషన్ రావు, తిరుమల రావు, రమేష్, మున్వర్ ఖాన్, రాము, లక్ష్మ ణ్, మురళి, కట్ట కృష్ణ, లింగమూర్తి రాజశేఖర్, శేఖర్ రెడ్డి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి

### -రేషన్ షాపును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్డుదారులకు సమయానికి సన్నబియ్యం అందించాలన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలోని జూబ్లీపురలో గల రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈపాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని సూచించారు. స్టాక్ వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. నిర్ణీత సమయంలో షాపు తెరిచి ఉంచాలని రేషన్ పంపిణీలో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు. .


## ఎంఎల్ఏ జారే సారధ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ప్రజాపక్షం/ములకలపల్లి: జగన్నాధపురం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న పేద మధ్యతరగతి ప్రజల కలను నేడు ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అదే విధంగా ఎంఎల్ఏ జారే ఆదినారాయణ నాయకత్వంలో జగన్నాధపురం పంచాయితీలో ఎల్‌వన్‌లో 292 పేర్లు నమోదు చేయగా 51 ఇల్లు మంజూరు అయ్యాయని, మిగిలిన కుటుంబాలకు దశల వారీగా ఇళ్ళు మంజూరు అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఇల్లు నిర్మించాలని, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎవరు గందరగోళం పడవద్దుని అపోహాలు పెట్టుకోవద్దని దశలవారీగా బిల్లులు చెల్లింపు ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పలుమార్లు గుర్తు చేశారని అన్నారు. పంచాయితీ సెక్రెటరీ ఇబ్రహీం లబ్దిదారుల వివరాలు సేకరించి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో అప్లోడ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌పై చర్యలేవీ..?

**-బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోరా...?**
**-ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా అధికారులకు మమకారమేంటో..?**






ప్రజాపక్షం/సత్తుపల్లి: తప్పుడు రిపోర్టులతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న ఆల్ఫా స్కానింగ్ సెంటర్‌పై చర్యలు ఎప్పుడూ తీసుకుంటారని ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నిస్తున్నారు. బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన జిల్లా ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూ, తూ మంత్ర తనిఖీలతో మమ అనిపిస్తున్న జిల్లా ఉన్నతాధికారులకు సత్తుపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రులపై ఉన్న మమకారం ఏమిటని మేధావులు అడుగుతున్నారు. ఈ నెల 19న 6 నెలల గర్భిణి పండుగ అనూష పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ లో గైనకాలజిస్ట్ లలిత కుమారిని కలిసి తన ఆరోగ్య పరిస్థితిని వివరించడం, గైనకాలజిస్ట్ ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు రిఫర్ చేయడం, గర్భిణికి ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాహకులైన రేడియాలజిస్ట్ రాకేష్ స్కానింగ్ చేయటం, స్కానింగ్ సెంటర్ లో రిపోర్టులు తారుమారు కావటం, రిపోర్టులు చూడకుండా ఓ సీనియర్ వైద్యురాలు మందులు రాసివ్వటం, మందులు వాడిన గర్భిణీ అస్వస్థతకు గురి కావడం, తప్పు తెలుసుకున్న స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తప్పు జరిగిందని ఒప్పుకోకపోగా, ముందుగా బాధితులను బెదిరించడం, మీడియా వారు రంగ ప్రవేశం అనంతరం ఇదే మీ పెద్ద తప్పు కాదని, చిన్న విషయమేనని సమర్థించుకోవడం వైద్యంపై, ప్రజలపై వారికున్న నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తుంది. పైసలు తప్ప ప్రజల ప్రాణాలు ఏమైపోతే మాకేంటి అనేలా సత్తుపల్లి పట్టణంలోని కొందరు ప్రైవేట్ వైద్యులు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు పరిస్థితి ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము బాలాజీ నర్సింగ్ హోమ్, ఆల్ఫా స్కానింగ్ సెంటర్ వలన బాధను అనుభవించామని, స్కానింగ్ సెంటర్ వారు ఇచ్చిన తప్పుడు రిపోర్టులను చూడకుండా, వైద్యురాలు నిర్లక్ష్యంగా మందులు రాయటం, వాటిని వాడిని నా భార్య, గర్బిణీ అనూష కడుపునొప్పితో బాదపడటం జరిగిందని, ఇదే విషయంపై వైద్యురాలిని ప్రశ్నించగా తమపై కనికరం లేకుండా ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా ఆమె భర్త తమపై దురుసుగా ప్రవర్తించడం తమను తీవ్ర అవమానానికి గురి చేసిందని, ప్రశ్నించినందుకు తమ ఆసుపత్రికి మరల రావద్దని చెప్పడం ఏమిటని, గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ చేసిన తప్పుకు రేపు పుట్టబోయే బిడ్డ పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని భయపడుతూ క్షణమొక యుగంలా గడుపుతున్నామని తమకు న్యాయం చేయాలంటూ గర్భిణీ భర్త పందూరి కిరణ్ జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారిణికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం ఏమిటని బాదితులు, ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తున్నారు. సత్తుపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రులపై తూ, తూ మంత్ర తనిఖీలతో కాలక్షేపం చేయటం వెనుక ఆంతర్యం ఏమిటని, ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్లపై, అంత మమకారం జిల్లా అధికారులకు ఎందుకని ప్రజాస్వామ్యవాదులు, మేదావులు, ప్రజలు అడుగుతున్నారు. తక్షణమే తప్పుడు రిపోర్టులు ఇచ్చిన ఆల్ఫా స్కానింగ్ సెంటర్, ఇకపై మీకు మేము వైద్యం అందించమంటూ నిర్లక్ష్యంగా మాట్లాడిన వైద్యురాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికా చేతిలో కీలుబొమ్మ ప్రధాని మోడీ

**- బహుళజాతి సంస్థల చేతిల్లోనే విత్తనాల తయారీ**
**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని**




ప్రజాపక్షం/ బోనకల్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలుబొమ్మగా మారాడని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుందర్శన్‌రావు ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని, పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం రావినూతల గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ రైతు సదస్సు డివిజన్ నాయకులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విత్తనాల తయారీ బహుళ జాతి సంస్థల చేతుల్లోకి వెళ్లిందని, దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్త ంచేశారు. ప్రధాని మోడీ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ అదానికి వేలాది ఎకరాలను కట్టబెడుతున్నాడని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నాడని, అధికారం కోసం రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. స్వామినాధన్ కమీషన్ సిఫార్సు అమలు వల్లే రైతులకు లాభం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేసే వరకు రైతు సంఘాలు ఐక్యంగా పోరాటం చేసి విజయం సాధించాయన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న సీతారామ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయటం లేదో జిల్లా రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు వల్లే జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. భవిష్యత్‌లో రైతు సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు, మధిర డివిజన్ నాయకులు మడుపల్లి గోపాలరావు, కిలారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : భూ భారతి చట్టానికి సంబంధించి ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రఘునాథపాలెం తహసీల్దార్ ఎస్. శ్వేత తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో తహసీల్దార్ శ్వేత ఆధ్వర్యంలో, శివాయిగూడెంలో నయాబ్ తహసీల్దార్ మురళీధర్ ఆధ్వర్యంలో భూ భారతికి సంబంధించి సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి రైతులు, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు భూ సమస్యలను పరిష్కరించేందుకు దరఖాస్తుల స్వీకరణకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. వేపకుంట్లలో 203, శివాయిగూడెంలో 19 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని గొల్లగూడెంలో భూ భారతికి సంబంధించి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అర్బన్ తహసీల్దార్ సైదులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, లకావత్ సైదులు, ఆర్ఐ వహీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగతో ఉక్కిరిబిక్కిరి..!

**-ప్రజలకు తప్పని తిప్పలు**
**-చర్యలు తీసుకోవాలని డిమాండ్**



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండలంలోని సంజీవరెడ్డిపాలెం గ్రామం సమీపంలోని రహదారిపై తారు ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న పొగ ధూళి, దుమ్ము, కాలుష్యం వలన వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తారు ఫ్యాక్టరీ వలన పొగతో రహదారిపై వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీ వలన శ్వాస కోసం వ్యాధులతో ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ నుండి వెలువడే పొగ ధూలి, దుమ్ము తో వాయుకాలుష్యం మెండుగా జరుగుతుందని పలువురు తెలుపుతున్నారు. ఫ్యాక్టరీ పొగ గొట్టాన్ని తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడం వలన పొగతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే విపరీతమైన పొగ వెదజలుతుండటంతో ఈ ప్రాంతంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ముక్కులు మూసుకొని మరి వెళ్ళే దుస్థితి. ఈ ఫ్యాక్టరీకి అనుమతించిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఏ ప్రాదిపదికన అనుమతులు జారీ చేశారో వారికే తెలియాలి.

# నత్తనడకన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం..!



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ హౌస్ నత్తనడకన సాగుతుంది. సోంపల్లి గ్రామానికి పైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే అసలు ఇంటి నిర్మాణం ఏవిధంగా ఉంటుందో చూపించేందుకు వీలుగా ప్రభుత్వం మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనా ఏర్పాటు చేస్తుంది. కానీ బూర్గంపాడు మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ మాత్రం నెలలు కావస్తున్న పూర్తి కావడం లేదని, ఇందిరమ్మ ఇంటి నమూనా చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నప్పటికీ పనులు మాత్రం త్వరితగతిన పూర్తి కావడం లేదని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ ఇంటి నమూనా ప్రజలకు చూపించేందుకు అధికారులు ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారు.

**పూర్తి చేస్తాం....హౌసింగ్ ఏఈ సత్యనారాయణ**

మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనాను మరో రెండు వారాలలో పూర్తి చేస్తామని హౌసింగ్ ఏఈ సత్యనారాయణ ప్రజాపక్షంకు తెలిపారు. గతంలో ఏడు మండలాలకు ఒకే ఏఈగా విధులను నిర్వహించడంతో అలస్య అయిందని, ఇప్పుడు నూతనంగా ఏఈలు రావడంతో పనులపై పూర్తి స్థాయి దృష్టి సారించడం జరుగుతుందన్నారు.

# పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం

**-ఎంఎల్ఏ జారే ఆదినారాయణ**



ప్రజాపక్షం/చంద్రుగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం పేద ప్రజలకు చుట్టంగా మారిందని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శీతాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంతో ధరణితో పేదలకు అనేక రకాల భూ సమస్యలు తలెత్యాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తేవడం జరిగిందన్నారు. ఈ చట్టం పైలెట్ ప్రాజెక్ట్‌గా కొన్ని మండలాల్లో విజయవంతం అయ్యాయని తెలిపారు. జూన్ 3 నుండి 20వ తారీకు వరకు ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయంలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ సదస్సులో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధి విధానాలుగా వివరించబడతాయన్నారు. గత ధరణి చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో పంచాయితీ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వాలన్నారు. భూ భారతి రెవెన్యూ చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో ధరణి భూస్వాములకే వరంగా మారిందన్నారు. ధరణి వల్ల పేదలకు పూర్తి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా రేపల్లెవాడ గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, ఆర్ఐ ఆంగోతు తారాచంద్, రెవెన్యూ సిబ్బంది రామారావు, రోజా, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, ఫజల్ బక్ష, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం




ప్రజాపక్షం/మణుగూరు: మండల పరిధిలోని గుట్టమల్లారం రైతు వేదిక నందు పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా క్యూఎస్ఈవి నాణ్యమైన విత్తనం ప్రతి గ్రామానికి విత్తనోత్పతి పథకం ద్వారా రాయితీ పై వరి లో డబ్ల్యూజిఎల్44(సిద్ధి) రకం, పెసరలో ఎంజిజి295 రకం పంట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ రైతులు ఈ నాణ్యమైన విత్తనాలు తో పంట పండించి వానాకాలం సీజన్ లో మంచి దిగుబడి సాధించాలని కోరారు. అలాగే వీటి నుంచి వచ్చిన విత్తనాలను ఆ గ్రామాల్లోని మిగతా రైతులు వచ్చే సీజన్లో ఈ విత్తనాలను వాడాలని, రైతులు ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నరావిగూడెం, మణుగూరు, సమితిసింగారం, అన్నారం గ్రామాల రైతులకు ఈ విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వ్యవసాయ అధికారీ వి రాహుల్ రెడ్డి, మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు, మణుగూరు డిప్యూటీ తహశీల్దార్ రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపి,ఆయా గ్రామాల రైతులు కొమరం వెంకటమ్మ, తెల్లం రమణ, నాదెండ్ల సతీశ్, కలెబోయిన ప్రసాద్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పిరినాకి నవీన్, కాంగ్రెస్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలుగు నిర్మాణ పనులకు భూమి పూజ



ప్రజాపక్షం/చంద్రుగొండ: చంద్రుగొండ మండలంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్ట్ సీతాయిగూడెంలోని వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణ పనులకు బుధవారం అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ అలుగు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ 33కోట్లు నిధులు మంజూరి చేయడం జరిగిందన్నారు. అలుగు నిర్మించడంతో పాటు, ఆయకట్టు సాగుకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. తొలుత సీతాయిగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఎస్ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్, డీఈ క్రిష్ణ శంకర్, ఏఈ నరసింహారావు, తహసీల్దార్ సంధ్యానాణి, ఎంపీడీవో అశోక్, డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, పంచాయితీ శాఖ డీఈ సైదుల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ బైరా గోపికి సన్మానం



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మం డల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బైరా గోపిని మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ ఎంపిటిసి జడల వసంత వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కే గౌసుద్దీన్, మాజీ సర్పంచ్ సక్రు, మణికొండ నాగేశ్వరరావు, సొందుల నాగరాజు, బానోత్ రాజేష్, రామారావు, మూతి కోటేశ్వరరావు, పొదుగు హరీష్, ఖలీల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత మదన్‌లాల్‌కు ఘన నివాళి




ప్రజాపక్షం/కారేపల్లి: వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, దివంగత జన హృదయ నేత బానోత్ మదన్ లాల్ సంస్మరణ సభను బిఆర్ఎస్ సింగరేణి మండలం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన ఈ సంతాప సభకు పలు పార్టీల నాయకులు హాజరై మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గిరిజన బంజారా జాతిలో పుట్టిన మదన్ లాల్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పరితపించినట్లు తెలిపారు. శాసన సభ్యులుగా ఐదేళ్ల పాటు నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని సేవలు అందించినట్లు తెలిపారు. ఆయన మరణం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు.

# పేదలను వంచిస్తున్న పాలకులు

**-ప్రజా సమస్యలను పరిష్కరించాలి**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జానిమియా**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన పాలకులు ప్రజలను వంచించి పాలన సాగిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో రఘునాథపాలెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పల్లెపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జానిమియా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల ను అమలు చేస్తామని గద్దెనెక్కి రెండేళ్లు కావస్తున్నా ఒక గ్యారెంటీ కూడా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా, రుణమాఫీ వంటి హామీలు పూర్తి స్థాయిలో ఎవరికి అందలేదని ఆయన తెలిపారు. రాజీవ్ యువవికాసం పేరుతో నిరుద్యోగ యువకులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ కమిటీలు సూచించిన వారికే మంజూరు చేస్తున్నారని దీని వల్ల అర్హులు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ఎన్నకల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని అందుకే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గిస్తూ వస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సిపిఐ శ్రేణులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి బాగం ప్రసాద్, నాయకులు జూల వెంకటేశ్వర్లు, బోడ చిన, రావెళ్ల సురేష్, నాగ, గరిడ రాంబాబు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ఎమ్మెల్యే రాగమయి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదలకు సంక్షేమం పథకాలు అందిస్తూ, పల్లెలను, పట్టణాలను అభివృద్ధి పదం వైపు నడిపించేది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పట్టణంలోని 1,2,3,4,17 వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని, కాంగ్రెస్ జెండా ప్రతి ఇంటి పై ఎగరాలని, అందుకు అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని, ప్రజలు కష్ట సుఖాల్లో తోడు, నీడగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్, కుమారి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అద్యక్షుడు కాంగ్రెస్ పార్టీ గాదె చెన్నకేశవరావు, చలగుళ్ళ నర్సింహారావు, కమల్ పాషా, సుజలరాణి, పింగుల సామ్యేల్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల వేధింపులతో మహిళ ఆత్మహత్య

**ప్రైవేట్ బ్యాంక్‌పై చర్యలు తీసుకోవాలి : సిపిఐ**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** టాటా స్టార్టింగ్ బంధన్ ప్రైవేట్ బ్యాంకు వారి వేదింపులతో బుధవారం ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే మహిళని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు.విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ బలవన్మరణానికి కారణమైన ప్రైవేట్ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని, బేగంను వేధించిన ప్రైవేట్ బ్యాంకు సిబ్బంది, అధికారులపై కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. బేగం టాటా స్టార్టింగ్ బంధన్ బ్యాంకుల వద్ద అప్పు తీసుకుని నెల, నెల సక్రమంగానే చెల్లిస్తుందని. ఈ మధ్యకాలంలో ఆమెకు అనారోగ్యం కారణంగా ఒక నెల ఈఎంఐ చెల్లించకపోవడంతో ఆమె ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆమెను అసభ్య పదజాలంతో దూషిస్తూ, నీవు అప్పు కట్ట లేకపోతే, చనిపోవాలని, చనిపోతే ఇన్సూరెన్స్ వస్తుందని అది కంపెనీకి యాడ్ అవుతుందని, నీవు చనిపోయి అయినా సరే అప్పు కట్టాలని వేధించడంతో ఆమె మానసిక



వేదనతో, అవమానం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని, ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సిబ్బందిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని దండు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రైవేటు బ్యాంకులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేంసూరు మండల నాయకులు కిన్నెర మారయ్య, సంతోష్, జాకీర్ పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డిసిపి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని హనుమ తండా వద్ద పశువుల అక్రమ నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను ఖమ్మం జిల్లా అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఎవరు వాహనాలను స్వయంగా ఆపకూడదని నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచార ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా తీసుకొని రావద్దని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తి మర్యాద శ్రద్ధలతో, మత సామరస్యంతో




జరుపుకునేలా అవసరమైనచోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# పామాయిల్ సాగు లాభదాయకం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** పామాయిల్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ తెలిపారు. బుధవారం రఘునాథపాలెం మండలం బాటపేట గ్రామాల్లో రైతుల పామాయిల్ తోటల్లో జరిగిన రైతుల ముఖాముఖి సదస్సులో ఉద్యానవన అధికారి ఎంవి మధుసూదన్ పాల్గొని మాట్లాడారు. పామాయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలను వేసుకుని ఆదాయాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. పామాయిల్ సాగు ఎందుకు వేయాలి, ఇతర పంటలతో పోలిస్తే వచ్చే లాభాల గురించి రైతులకు వివరించారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు, ఉద్యాన అధికారి నగేష్, రైతులు మానుకొండ రాధాకిషోర్, గ్రోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట కృష్ణప్రసాద్ మృతిపట్ల కలెక్టర్ సంతాపం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయునిగా పనిచేస్తున్న నల్లగట్ల వెంకటకృష్ణప్రసాద్ మృతి పట్ల జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంలో గల వారి స్వగృహంలో ఉంచిన వెంకటకృష్ణప్రసాద్ భౌతికాయాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



# 6న వైరాలో మదన్‌లాల్ సంతాప సభ

**ప్రజాపక్షం/వైరా:** వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ నెల6న శుక్రవారం వైరా రింగు రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నారు. బిఆర్ఎస్ శ్రేణులు మదన్‌లాల్ అభిమానులు ప్రతిఒక్కరూ ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 9గంటలకు సంతాప సభ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంచినీటి కోసం
# ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**ప్రజాపక్షం/బోనకల్ :** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో కొన్ని రోజులుగా మంచినీరు రావడంలేదని బుధవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20రోజులుగా మిషన్ భగీరథ నీరు అందక తాగునీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని అన్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా మా గోడును పట్టించుకోవటం లేదన్నారు. మిషన్ భగీరథ పైపులు పగిలి పోయాయని, అందుకే తాగునీరు రావడం లేదని, బాగు చేయటానికి నిధులు లేవని అధికారులు చెప్పుతున్నారన్నారు. ప్రస్తుతం ఎండలు బాగా దంచికోడుతున్న సమయంలో కనీసం గొంతు తడుపుకునేందుకు మంచినీరు అందక, కొనే పరిస్థితి లేక నానా యాతన పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను బాగు చేసి మంచినీటిని అందించి తమ కష్టాలను తీర్చాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని భద్రమ్మ, కొమ్మినేని ప్రమీల, తోటల రమణ, కొమ్మినేని నిర్మల, సుంకర వెంకటరావమ్మ, దప్ప రంగయ్య, గొప్ప వీరబాబు, సీతారాములు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండల 20వ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/చర్ల : ఈనెల 10న జరిగే మండల మహాసభను జయ ప్రథం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం సమీపంలో మండల కౌన్సిల్ సమావేశం నూపా తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. అనేక పోరా టాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిందని, ఆ పోరాటాలు ఫలాలు నేడు ప్రజలు అనుభవిస్తున్నారని చెప్పారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల అయిందని, ఇప్పటి వరకు దేశంలో ఏ పార్టీకి నూరేళ్ల చరిత్ర లేద న్నారు.భూమి కోసం భుక్తి కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టారని చెప్పారు. మరికొన్ని చోట్ల పోడు భూముల పోరాటం చేసి గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు దక్కేలా కృషి చేశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా పోడు పట్టాలు రాలేని, వాటికోసం పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. సాగునీటి చెక్‌డ్యాంలు, రోడ్లు, వలస ఆదివాసీలకు కులధృవీ కరణ పత్రాలు, పోటుపట్టాలు ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి మహాసభలో చర్చించేందుకు మాహాసభ జరుగుతుందని, ఈ మహాస భను జయప్రథం చేసేందుకు పార్టీ సభ్యులు, ప్రజాసంఘాలు, సాను భూతి పరులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, పాలంచ రామారావు, కోట శంకర్, పాలెం సత్యనారాయణ, పూజారి రాము, మడివి దేవయ్య, ఎలకం రామయ్య, సబ్కా ఎర్రయ్య, సోడి కన్నయ్య, కాకర్ల అనసూయ, పయ్యావుల జయమ్మ, పోడియం ఆదిలక్ష్మి, పూజారి లక్ష్మీ, మోట్ల ఆదిలక్ష్మి, నూప రాము,కట్టం ముత్తయ్య, సోడి జోగయ్య, సూదుల నరసయ్య, కోటి ముత్యాలరావు, మంగమ్మ, నర్సమ్మ, భద్రం, వసంత్ ప్రశాంత్, అన్నపూర్ణ, పద్మ, వామనరావు, రామకృష్ణ, తులసి, రజని, ముద్దయ్య, బాలరాజు, నాగేశ్వరరావు, కారం వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.






# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : భూ సమస్యలున్న వారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జూన్ 20వరకు నిర్వహించే రెవెన్యూసదస్సుల్లో భాగంగా లక్ష్మీ దేవిపల్లి మండలం బంగారుచెలక గ్రామంలో నిర్వహించిన భూభారతిలో భూ సమస్యలపై రైతులిచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం, హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ లేకుండా ఉండటం, పట్టాపాస్ పుస్తకం లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీక రించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్టీ బిలో చేర్చిన భూ సమస్యలు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబం ధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్వోఎఫ్ఆర్ చట్టం ప్రకారంఅధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడతారని అన్నారు. నిర్దేశించిన గడువులోపు పరిష్కరిస్తారని చెప్పారు. దరఖాస్తులు సమర్పిం చేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహశిల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్త గూడెం ఆర్‌డిఓ మధు, లక్ష్మీ దేవిపల్లి తహశిల్దార్, ఇతర సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు





ప్రజాపక్షం/ముదిగొండ : భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నట్లు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు తనిఖీ చేసి భూ సమస్యలకు సంబంధించి రైతులు నుంచి దరఖాస్తులు స్వీకర ణను పరిశీలించారు. ఆ తరువాత రెవెన్యూ సదస్సులు నిర్వహణపై అధి కారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, భూ భారతి చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ మార్పులు,నిషేధిత భూములు, చేర్పులు, మార్పులు వంటి సేవలు సుల భతరం అవుతాయని ఆయన వివరించారు. రైతులు, అధికారులు కు సు లభంగా అర్థం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికా ర్డ్‌లో తప్పులు సవరణకు పెండింగ్ సాదాబైనామా దరఖాస్తులు పరి ష్కారం లభిస్తుందన్నారు. అదేవిధంగా భూ హక్కులు ఏ విధంగా సంక్ర మించిన మ్యుటేషన్ చేసి రికార్డు లలో నమోదు చేయవచ్చుని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వహిదా సుల్తానా, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలం లోని గువ్వల గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వ లేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే, ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొ న్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇంది రమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అరత ఉన్న ప్రతీపేదోడికి ఇంటి ని మంజూరు చేస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖ మూరి రమేష్, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ షాపుల తనిఖీ

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : మూడు నెలల రేషన్ బియ్యం సరఫరా జరుగుతుండగా జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి దేవి రేషన్ షాపులను బుధవారం తనిఖీ చేశారు. జిల్లాలో ఆదివారం మూడు నెలల రేషన్ బియ్యం సరఫరా మొదలుకాగా ఆమె పలు షాపుల్లో సరఫరా వ్యవహారంపై తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ కార్డు దారులకు అవసరమైన 17287 వేల మెట్రిక్ టన్నుల బియ్యంను ఎంఎల్ఎస్ పాయింట్ నుండి చౌకధరల దుకాణాలకు దఫల వారీగా తరలిస్తున్నారని తెలిపారు. ఈ నెలాఖరు వరకు బియ్యం పంపిణీ ఉంటుందని, డీలర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లాలోని 443 రేషన్ షాపుల్లో బుధవారం నాటికి 32.488 మంది కార్డు దారులకు బియ్యం సరఫరా పూర్తయ్యిందని ఆమె తెలిపారు.

# దేవాలయం పునఃప్రతిష్ట మహోత్సవానికి మంత్రికి ఆహ్వానం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలం లోని గువ్వలగూడెంలో గంగమ్మ దేవాల యం పున ప్రతిష్ఠ మహోత్సవం కు రావాల ని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచా ర శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అహ్వానించారు. బుధవారం క్యాంపు కార్యాలయం లో కమిటి ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవాలయం, విగ్రహా పున ప్రతిష్ఠ ఈ నెల 5 నుంచి 8 వరకు జరిగే ఉత్సవాలకు రావాలని కోరారు. దేవాలయం విశిష్టత ను వివరించి. పున ప్రతిష్టకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు, యర్రయ్య. అమరనేని రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళాసాధికారిత సాధించాలి



ప్రజాపక్షం/ఇల్లెందు: దేశంలో మహిళా సాధికారిత సాధించాలని సీపీఐ అను బంధ తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ విఠల్‌రావు రాజ్‌భవన్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ ఐడబ్ల్యూ 71వ ఆవిర్భావ వేడుకలో మాట్లాడారు. ఈ మేరకు ముందుగా సంఘం పతాకాన్ని ఆవిష్కరించి భారతదేశంలో మొట్టమొదటి సంఘం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అని, మహిళలపై జరుగు తున్న హింస రాజకీయాలకు వ్యతిరేకంగా జూన్4,1954న కలకత్తా మహానగరంలో ఆవిర్భవిం చిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలు ఉద్యమించారని వారి స్ఫూర్తితో తెలంగాణ ప్రాంతంలో నైజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు చాకలిఐలమ్మ, గుజ్జుల సరళా దేవిలాంటి ఎంతో మంది మహిళలు పోరాటాలు పాల్గొన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో కనకతార, మేరీ పద్మ, దేవరకొండ సుమతి, గుగులోత్ సోని, చంద్రావతి,బంధం లక్ష్మి ,ఈ.అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 14న రెండు రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు

ప్రజాపక్షం/ఇల్లెందు: ఈనెల 14న కార్తికేయ డాన్స్ మాస్టర్ బాలసాయి జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమి ఆధ్వర్యంలో పట్టణంలోని సీఈఆర్ క్లబ్ జేకే కాలనిలో రెండు రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు అకాడమీ డాన్స్ మాస్టర్లు కదారి వెంకటేశ్, అరుణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ జ్ఞాపికను, మధ్యాహ్నభోజనం సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీనియర్, జూనియర్స్ గ్రూపులో మొదటి బహుమతి రూ.15,116లు, రెండో బహుమతి రూ.10,116లు, మూడో మహుమతి రూ.5,116లు, నాలుగో బహుమతి రూ.3,116లు, సీనియర్ సోలో ఫోక్, వెస్టన్ మొదటి బహుమతి రూ.4,116లు, రెండో బహుమతి రూ.2,116లు, మూడో మహుమతి రూ.1,116లు, జూనియర్ సోలో ఫోక్, వెస్టన్ మొదటి బహుమతి రూ.3,116లు, రెండో బహుమతి రూ.2,116లు, మూడో మహుమతి రూ.1,116లు, సీనియర్ సోలో క్లాసికల్ మొదటి బహుమతి రూ.4,116లు, రెండో బహుమతి రూ.2,116లు, మూడో మహుమతి రూ.1,116లు, జూనియర్ సోలో ఫోక్, వెస్టన్ మొదటి బహుమతి రూ.3,116లు, రెండో బహుమతి రూ.2,116లు, మూడో మహుమతి రూ.1,116లు అని తెలిపారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఆర్డీఓ కార్యాలయ ఆవరణలోని ఈవిఎం గోడౌ న్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవిఎం భద్రతకు సంబం ధించి ప్రతీ నెలా తనిఖీ చేయడం జరుగు తుందన్నారు. ఇందులో భాగంగా బుధ వారం కూడా తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవిఎం, వివి ప్యాట్లు ఉన్న గదిని, సిసి కెమేరా గదిలో కెమేరాల పనితీ రును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరినీ లోనికి పంపరాదని ఆదేశించారు. అనంతరం తనిఖీ రికార్డులో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎన్నికల సూపరింటెండెంట్ ఎండి ముజాహిద్, రంగప్రసాద్, పొలిటికల్ పార్టీ నాయకులు నోముల రమేష్, లక్ష్మణ్ అగర్వాల్, రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.